
జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
## కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి
సోమవారం 15-9-2025 పేజీలు : 8



# వరి రైతు విలవిల

- కంకినల్లి, దోమ, ఆకు ఎండు తెగుళ్లతో ఇబ్బందులు
- మందుల పిచికారితో ఆర్థిక భారం

కరీంనగర్, హుజూరాబాద్, సెప్టెంబరు 14

వానాకాలం సాగులో రైతులకు అవస్థలు తప్పడం లేదు. ఇప్పటికే యూరియా బస్తాల కోసం రైతులు దుకాణాల చుట్టూ తిరుగుతున్నారు. ఇదే సమయంలో వరికి తెగుళ్లు సోకడంతో లబోదిబోమంటున్నారు. 15 రోజులుగా వాతావరణంలో వచ్చిన మార్పుల వల్ల కంకినల్లి, దోమ, ఆకు ఎండుతెగుళ్లు సోకి వరి కర్ర లు ఎర్రబారిపోతున్నాయి. డివిజన్‌లో హుజూరాబాద్, జమ్మికుంట, ఇల్లందకుంట, వీణవంక, సైదాపూర్, శంకరపట్నం మండలాలున్నాయి. 1.2 లక్షల ఎకరాల్లో సాగు భూమి ఉండగా, 80 వేల ఎకరాల్లో వరి, 20 వేల ఎకరాల్లో పత్తి, 10 వేల ఎకరాల్లో మొక్కజొన్న, 10 వేల ఎకరాల్లో ఇతర పంటలను సాగు చేస్తున్నారు. ఈసారి వరిపంటకు తెగుళ్లు బెడద తీవ్రమైంది. ఎస్సారెస్పీ ఆయకట్టు కింద, బావుల్లో, బోర్లలో నీళ్లు ఉన్న రైతులు అధికంగా వరిసాగు చేశారు. వరి పొట్ట దశకు వస్తుండడంతో క్రిమి కీటకాలు ఎక్కువయ్యాయి. కంకినల్లి, దోమ, ఆకు ఎండుతెగుళ్లకు రైతులు మందులను పిచికారి చేస్తున్నారు. ఇప్పటికే దున్నడానికి, నాటు వేయడానికి, ఎరువులకు పెట్టుబడి పెట్టి సతమతమవుతుంటే కొత్తగా తెగుళ్లు రావడంతో రైతులు తలలు పట్టుకుంటున్నారు.



పట్టపగలే భార్యను కత్తితో పొడిచి
# హత్య చేసిన భర్త

- తల్లిదండ్రులను కాదని ప్రేమవివాహం చేసుకున్న భర్త చేతిలోనే హత్యకు గురైన మహిళ
- వీధిలో కత్తితో పొడిచి పరారైన నిందితుడు

రామగిరి, సెప్టెంబర్ 14 (ప్రజాజ్యోతి) : పెద్దపల్లి జిల్లా రామగిరి మండలంలోని పన్నూరు పంచాయతీ పరిధిలో ఆదివారం చోటుచేసుకున్న దారుణం స్థానికులను షాక్‌కు గురి చేసింది. పట్టపగలే భర్త కత్తితో భార్యను పొడిచి హత్య చేసిన ఘటన హృదయ విదారకంగా మారింది. బీమారం మండలంలోని మద్దికల్ గ్రామానికి చెందిన రమాదేవి(30), రామగిరి మండలానికి చెందిన పూసాల కృపాకర్(35) ను ప్రేమించి, తల్లిదండ్రులను కాదని 13 ఏళ్ల క్రితం ప్రేమవివాహం చేసుకుంది.

5 లో..

అన్నదాతల యూరియా అరిగోసకు
# కాంగ్రెస్ ప్రభుత్వమే కారణం

-6.12లక్షల మెట్రిక్ టన్నులు పంపిన కేంద్రం..
-1.76లక్షల మెట్రిక్ టన్నులు రాష్ట్రంవద్ద నిల్వలు..
- బ్లాక్ మార్కెటులో రైతుల సబ్సిడీ యూరియా..
-బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురేష్ రెడ్డి ధ్వజం..

2 లో..

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), సెప్టెంబర్14

తెలంగాణా రాష్ట్రంలో యూరియా కోసం రైతులు పడుతున్న అరిగోసకు కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ నిర్ణయాలే కారణమని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి ధ్వజమెత్తారు.



# అన్నదాతల యూరియా అరిగోసకు కాంగ్రెస్ ప్రభుత్వమే కారణం

**-6.12లక్షల మెట్రిక్ టన్నులు పంపిన కేంద్రం - 1.76లక్షల మెట్రిక్ టన్నులు రాష్ట్రంవద్ద నిల్వలు**

**-19,600వేల మెట్రిక్ టన్నులు పంపిణికి సిద్ధం -బ్లాక్ మార్కెటులో రైతుల సబ్సిడీ యూరియా**

**-బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురేష్ రెడ్డి ధ్వజం**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), సెప్టెంబర్14**

తెలంగాణా రాష్ట్రంలో యూరియా కోసం రైతులు పడుతున్న అరిగోసకు కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ నిర్ణయాలే కారణమని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి ధ్వజమెత్తారు. ఆదివారం రోజున ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సురేష్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రప్రభుత్వం కోరినట్లు 6.12లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను పంపించినట్లు తెలిపారు. ఇప్పటికే రాష్ట్రంవద్ద 1.76లక్షల యూరియా నిల్వలు ఉందని, అయినా యూరియా కొరత ఏర్పడటం సందేహాలకు తావిస్తోందన్నారు. కాంగ్రెస్ నేతలు వ్యాపారులతో కుమ్మక్కై యూరియాను బ్లాక్ మార్కెటుకు తరలించారని ఆరోపించారు. రాష్ట్రానికి సరిపడా నిల్వలు పంపించినారని ముఖ్యమంత్రి తెలుపగా, మంత్రులు మాత్రం ఆ నెపాన్ని కేంద్రంపై రుద్దే విఫల ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. లక్షా 85వేల మెట్రిక్ టన్నుల డిఏపి, 7లక్షల 20వేల మెట్రిక్ టన్నుల ఎన్పికెఎస్, 42వేల మెట్రిక్ టన్నుల ఎన్ఎస్పి సకాలంలో రాష్ట్రానికి కేంద్రప్రభుత్వం సరఫరా చేసిందని సురేష్ రెడ్డి లెక్కలు బహిర్గతం చేశారు. రైతులకు యూరియా సరిగ్గా సరఫరా చేయలేని కాంగ్రెస్ ప్రభుత్వం 6గ్యారెంటీలు, 420హామీలు ఎలా అమలు చేస్తారని నిలదీశారు. ముఖ్యమంత్రి తనకు ఆప్తుడని పదేపదే ప్రకటించే ఎమ్మెల్యే విజయరమణారావు నియోజకవర్గంలో రైతులకు ఏం సమాదానం చెబుతారని ప్రశ్నించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో సైతం యూరియా అడిగిన రైతులకు బేడీలు వేసి జైళ్ళకు పంపించిన ఘనతను మూటగట్టుకుందని గుర్తు చేశారు. రైతుల కన్నీళ్ళతో కాలం వెళ్ళదీస్తున్న ఇరుపార్టీలకు తగిన గుణపాటం చెప్తామని హెచ్చరించారు. ఇప్పటికైన ప్రభుత్వం మేల్కొని రైతులకు సరిపడా యూరియాను సరఫరా చేయాలని సురేష్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బిజెపి సుల్తానాబాద్ మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్, జిఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు కనుకుంట్ల జోగేందర్, బొడ్డుపల్లి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అక్క పెల్లి గ్రామస్తులు బ్రిడ్జి వద్ద శ్రమదానం

**ఎల్లారెడ్డిపేట ప్రజా జ్యోతి (సెప్టెంబర్ 14)**

ఎల్లారెడ్డిపేట మండలంలోని వీర్నపల్లి బిఎల్లారెడ్డిపేట రోడ్డు మార్గము రాయపల్లి వాగు వద్ద కొత్తగా నిర్మించిన బ్రిడ్జి వద్ద ప్రయాణికులకు తీవ్ర ఇబ్బంది కలిగే విధంగా రోడ్డు గుంతలు పడడంతో వాహన చోదకులు తీవ్ర అసౌకర్యాన్ని గుర్తించిన అక్క పెల్లి గ్రామస్తులు ట్రాక్టర్ ద్వారా గుంతలు పూడ్చి రోడ్డును చదును చేశారు .ఈ విషయం తెలుసుకుని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాట నరసయ్య కొత్తగా నిర్మించి రోడ్డును వదిలేసిన ప్రాంతాన్ని పరిశీలించి ఈ విషయం సిరిసిల్ల ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి తెలుపగా ప్రభుత్వ విప్పు ఆది శ్రీనివాసు కు ఫోన్ లో మాట్లాడి బ్రిడ్జికి ఇరువైపులా సిమెంట్ టు సిసి పోయాలని తెలుపగా ఇంజనీర్ ద్వారా ప్రతిపాదనలు పంపాలని ఆర్ అండ్ బి అధికారులకు ఆదేశించారు .రోడ్డు పరిశీలనలో అక్క పెల్లి గ్రామస్తులు , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి



నరసయ్య మండల కాంగ్రెస్ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి ,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండేటి రామ్ రెడ్డి దుమాల మాజీ సర్పంచ్ కదిరి శ్రీనివాస్ గౌడ్ చెన్నబాబు ,పందెర్ల శ్రీనివాస్, ముందే శ్రీనివాస్ , అక్కడి పెల్లి గ్రామస్తులు జంగా భూమిరెడ్డి మాదాసు బాబు ‚ఙు యాదవ్ నర్సయ్యలు తదితరులు పాల్గొన్నారు.

# బీసీల బావాజాలాన్ని గ్రామ గ్రామాన, గడప గడపకు తీసుకువెళ్తాము

**తమ హక్కులను సాధించుకునేందుకు చైతన్యంతో పోరాడాల్సిన అవసరం ఉంది**

**రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవులు**

**కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 14, (ప్రజాజ్యోతి)**



కరీంనగర్ పట్టణంలోని పద్మశాలి ఫంక్షన్ హాల్‌లో ఆదివారం ఘనంగా బీసీ రాజ్యాధికార సభ జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరైన రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవులు బీసీలను ఉద్దేశించి కీలక ప్రసంగం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,గత 75 సంవత్సరాలుగా బీసీలు ఎన్నో నష్టాలు చవిచూసినప్పటికీ ఇకపై మౌనం వహించకుండా, తమ హక్కులను సాధించుకునేందుకు చైతన్యంతో పోరాడాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. బీసీలలో చైతన్యం నింపడం కోసం తాను ఇప్పటికే పలు పుస్తకాలు, వ్యాసాలు రాసిన విషయాన్ని గుర్తుచేశారు. గ్రామ గ్రామాన, గడప గడపకు బీసీ బావాజాలాన్ని తీసుకెళ్లి అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.అదేవిధంగా, గతంలో హైదరాబాదులోని తాజ్ కృష్ణ హోటల్‌లో జరిగిన బీసీ సమావేశం ద్వారా ప్రభుత్వాన్ని కులగణన చేపట్టేలా ఒత్తిడి తెచ్చినట్లు గుర్తు చేశారు. అదే విధంగా, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించు కునేందుకు ఐక్యంగా పోరాటం చేయాలని సూచించారు. బీసీ రిజర్వేషన్ బిల్లును కేంద్రం 9వ షెడ్యూల్‌లో పొందుపరచాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవులతో పాటు, బీసీ ఇంటెలెక్చువల్ ఫోరం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఉరుమల్ల విశ్వం, ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ, బీసీ నాయకులు సబ్బని వెంకట్, బిసిఐఎఫ్ జిల్లా నాయకులు ఇప్పనపెల్లి సాంబాన్, మాజీ జెడ్పీటీసీ (చొప్పదండి) తదితరులు పాల్గొన్నారు. సుమారు వెయ్యిమంది బీసీ మేధావులు ఈ సభలో హాజరై, బీసీల రాజ్యాధికార సాధనపై చర్చించారు.

# సైనిక్ పాఠశాలలో “హిందీ దివస్”



**చొప్పదండి, సెప్టెంబర్ 14(ప్రజా జ్యోతి):**

హిందీ దినోత్సవం సందర్భంగా చొప్పదండి మండలం రుక్మాపూర్ సైనిక్ పాఠశాలలో ఆదివారం “హిందీ దివస్” ఘనంగా నిర్వహించారు. హిందీ భాష ప్రాముఖ్యత గురించి ప్రిన్సిపల్ కాళహస్తి, హిందీ ఉపాధ్యాయుడు శేఖర్ వివరించారు. విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి ప్రిన్సిపల్ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మాల సంఘం నేతకు సన్మానం



**చొప్పదండి, సెప్టెంబర్ 14(ప్రజా జ్యోతి):**

చొప్పదండి మండల మాలమహానాడు అధ్యక్షుడు పిట్ట మనోహర్ ను ఆర్నకొండ ఆదర్శ యువజన సంఘం సభ్యులు ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ మాలల హక్కుల కోసం, అభివృద్ధి కోసం పాటుపడతానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముద్ర లోన్ మంజూరు చేస్తామని , లక్షల 25 వేల రూపాయలు స్వాహా చేసిన వ్యక్తిపై కేసు నమోదు

**ఎల్లారెడ్డిపేట ప్రజా జ్యోతి( సెప్టెంబర్ 14 )**

ఎల్లారెడ్డిపేట మండలంలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన వ్యక్తి ముద్ర లోన్ ఆఫీసర్ అని ఫోన్ చేసి అతని కి5 లక్షల రూపాయల లోన్ మంజూరి చేసి ఇస్తానని నమ్మబలికి ,ప్రాసెసింగ్ ఫీజు కింద అని పలు దఫాలు దాదాపుగా లక్ష 25 వేల రూపాయల మోసంతో స్వాహా స్వాహా చేశాడని, బాధితులు ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇవ్వగా అతనిపై ఆన్లైన్ లో కేసు నమోదు చేయనైనది ఎస్సై రాహుల్ రెడ్డి తెలిపారు.ఎవరైనా బాధితులు సైబర్ క్రైమ్ కు గురి అయితే వెంటనే 1930 కి కాల్ చేసి వివరాలు నమోదు చేసినట్లయితే పట్టుకోవడానికి ఆస్కారం ఉంటుందని లేదా పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాలని పోలీసులు తెలిపారు.

# యంగ్ బాయ్స్ యూత్ క్లబ్ నూతన కార్యవర్గం

**చొప్పదండి, సెప్టెంబర్14 (ప్రజా జ్యోతి):**



చొప్పదండి పట్టణం లోని యంగ్ బాయ్స్ యూత్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా మహమ్మద్ షాబీర్ ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడి గా కడారి మోహన్, ప్రధానకార్యదర్శి గా బోడిగె మహేందర్ గౌడ్, కోశాధికారిగా జాతరగొండ రాజశేఖర్, ప్రచార కార్యదర్శిగా బోడిగె రమేష్ గౌడ్,కార్యవర్గ సభ్యులు గా ఎలిగేటి సంజీవ్, యం.డి జహీరొద్దీన్, గుంటి శ్యామ్, యం.డి ఖాజా ఆలీ, సింహాచలం కన్నయ్య, మంద చందు, జిట్ట కుమార్, బొడిగే శేఖర్ గౌడ్, రామోజు ప్రవీణ్, రాచర్ల లక్ష్మణ్ లను ఎన్నుకున్నారు.

# ఈనెల 16 న ఉత్తమ ఉపా ధ్యాయులకు అవార్డుల పంపిణీ కార్యక్రమం

**మండల విద్యాధికారి సిరిమల్ల మహేష్**



కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి సెప్టెంబర్ 14
కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని పలు గ్రామాల్లో గల పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను ఈనెల ఐదునసర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు ఎంపికైన ఉపాధ్యాయులకు మండల కేంద్రంలో గల రెడ్డి ఫంక్షన్ హాల్ లో ఈనెల 16 మంగళవారం రోజున అవార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి సిరిమల్ల మహేష్ తెలిపారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు ఈ కార్యక్రమానికి అందరూ హాజరై జయప్రదం చేయాలని ఆయన కోరారు

# కళాశాలల బంద్‌కు బిఎస్ఎఫ్ మద్దతు

**ఫీజు రీఎంబర్స్మెంట్ విడుదల చేయాలి**

**బిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జక్కనపల్లి గణేష్**



కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 14,(ప్రజాజ్యోతి)
రాష్ట్రంలో కళాశాలలకు బకాయిపడ్డ ఫీజు రీఎంబర్స్మెంట్ నిధులు వెంటనే విడుదల చేయాలని నేడు ఫెడరేషన్ ఆఫ్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ హయ్యర్ ఇన్స్టిట్యూషన్స్, 16వ తారీఖున తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ అండ్ పీజీ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్ర వ్యాప్త కళాశాలల బంద్ కు బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ (బిఎస్ఎఫ్) సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జక్కనపల్లి గణేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటివరకు పెండింగ్ లో ఉన్నటువంటి 8000 కోట్ల రూపాయలు, ఇప్పటికే టోకెన్ జనరేట్ చేసినటువంటి 1200 కోట్ల రూపాయల ఫీజు రీఎంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యార్థుల సంక్షేమం కోసం మాత్రమే ప్రైవేటు విద్యాసంస్థల నిరసనకు మద్దతు తెలుపుతున్నామని, విద్యార్థులకు నష్టం చేసే చర్యలకు ప్రభుత్వాగాని, ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు గానీ పూనుకుంటే ప్రతిఘటన చర్యలకు దిగుతామన్నారు. విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకోవాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు.

# పోలీసుల ఆకస్మిక తనిఖీలు




వీర్నపల్లి: సెప్టెంబర్-14 (ప్రజాజ్యోతి) కంచర్ల గ్రామంలో గంజాయి అనుమానిత వ్యక్తులు ఇళ్ళు మరియు కిరాణా వాహనాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన ఎస్ఐ లక్ష్మణ్

# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులే

**మతోన్మాదులకు మాట్లాడే హక్కు లేదు**

**ప్రభుత్వం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరుల స్మృతి వనం ఏర్పాటు చేసి పోరాట చరిత్రను ప్రజలకు తెలియచెప్పాలి**

**సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోడం రమణ**



తంగళ్ళపల్లి సెప్టెంబర్ 14: (ప్రజా జ్యోతి)
తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలలో భాగంగా ఈరోజు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో తంగళ్ళపల్లి మండలంలో కామ్రేడ్ అమృత్ లాల్ శుక్లా , కామ్రేడ్ సింగిరెడ్డి భూపతి రెడ్డి ల చిత్రపటాలకు పూలమాలలు వేసి స్తూపాలకు ఘనంగా నివాళు లర్పించారుఈ సందర్భంగా కామ్రేడ్ అమృత్ లాల్ శుక్లా తనయుడు శాంతి ప్రకాష్ శుక్లా ,సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోడం రమణ మాట్లాడుతూ భూమి కోసం , భుక్తి కోసం , వెట్టి చాకిరీ విముక్తి కోసం నైజాం నిరంకుశత్వ పాలనలో దొరలు , భూస్వాములు , పెత్తందారుల దోపిడీకి , అణచివేతకు వ్యతిరేకంగా కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో మట్టి మనుషులు చేసిన మహోత్తరమైన పోరాటమే తెలంగాణ రైతంగ సాయుధ పోరాటమని అన్నారు.ఈ పోరాటంతో ఇసుమంతా సంబంధం లేని బీజేపీ సెప్టెంబర్ 17 తెలంగాణ విలీన దినోత్సవాన్ని , విమోచన , విద్రోహ దినోత్సవంగా జరుపుతూ హిందూ ముస్లిం పోరాటంగా చిత్రీకరించి ప్రజలను ప్రక్కదారి పట్టించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.ప్రభుత్వం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరుల స్మృతి వనం ఏర్పాటు చేసి నాటి పోరాట చరిత్రను ప్రజలకు తెలియజేయాలని డిమాండ్ చేశారు.తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ వారికి ఘనమైన నివాళులు అర్పిస్తూ నాటి పోరాట చరిత్రను నేటి ప్రజానీకానికి తెలియజేయడంలో భాగంగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 10 నుండి 17 వరకు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను నిర్వహించడం జరుగుతుందన్నారు.సెప్టెంబర్ 17న జిల్లా కేంద్రంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి పోరాట అమరవీరుల చిత్రపటాలకు ఘనమైన నివాళులు అర్పించే కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని, ఇట్టి కార్యక్రమంలో జిల్లాలోని కమ్యూనిస్టు నాయకులు , కార్యకర్తలు , అభ్యుదయవాదులు , ప్రజానీకం అందరు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జవ్వజి విమల ,జిల్లా కమిటీ సభ్యులు సూరం పద్మ, సిపిఎం నాయకులు బెజుగం సురేష్ , మర్కంటి నర్సయ్య , కూచన శంకర్ , అన్నల్దాస్ గంగాధర్ , అక్కల శ్రీనివాస్ , జెల్ల సదానందం , అవధూత హరిదాసు , కోడం వేణు , రాంనారాయణ , పోచమల్లు , సంపత్ , నరేష్ , నాగనాథ్ , రంగయ్య లు పాల్గొన్నారు

# ఎన్టీఆర్ నగర్‌లో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం

**అసాంఘిక కార్యకలపాలకు పాల్పడే వారికి కఠిన చర్యలు తప్పవు**

**రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), సెప్టెంబర్ 14:
రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల జోన్ మంచిర్యాల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ లో పట్టణ పోలీస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమంలో రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీపీ కాలనీ ప్రజలతో మాట్లాడి ఈ ప్రాంతంలో ఉన్న సమస్యల గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది. ఏదైనా సమస్య ఉంటే ఏ సమయం లో అయిన స్థానిక పోలీస్ అధికారులకు, డయాల్ 100 కాల్ చేసి సమాచారం అందించినప్పుడు మంచిర్యాల పట్టణ పోలీస్ వారు వెంటనే ప్రతిస్పందిస్తారని తెలిపారు. ఎవరైనా ప్రజా జీవనానికి భంగం కలిగించిన, చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడిన చట్టపరమైన కఠినమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా కార్డన్ అండ్ సెర్చ్ కార్యక్రమంలో నిర్వహించడం జరుగుతుందని దానిలో భాగంగా ఆ ప్రాంతం ను పూర్తిగా ఆధీనంలోకి తీసుకొని ఈ ప్రాంతంలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిని గుర్తించడం కోసం, ఎలాంటి ధృవ పత్రాలు లేని వాహనాలను గుర్తించడానికి, అన్ క్లెయిమడ్ వాహనాలు, ప్రమాదకరమైన పేలుడు పదార్థాలు, తదితర వాటిని చట్ట విరుద్ధంగా అక్రమంగా నిల్వ ఉంచడం, అమ్మడం చేయడం, రవాణా చేసే వారిని గుర్తించడం, అదేవిధంగా ఈ కార్డన్ అండ్ సెర్చ్ మరొక ముఖ్య ఉద్దేశం చట్ట ప్రకారం జీవనం సాగించే ఎవరికీ ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండే ప్రజలకు పోలీస్ ఎప్పుడు అందుబాటులో ఉంటుంది. వారికీ సహాయ సహకారం అందిస్తాం వారికీ అండగా ఉంటాం అన్నారు. అదేవిదంగా చట్ట విరుద్ధంగా ఎవరు పనిచేసిన ఎవరిని వదిలి పెట్టేది, ఉపేక్షించేది లేదు అని అసాంఘిక కార్యకలపాలకు పాల్పడే వారిని తప్పకుండా చట్టపరమైన కఠిన చర్యలు ఉంటాయని గారు హెచ్చరించారు. అంతకుముందు చట్ట వ్యతిరేకంగా చేసే చర్యల నియంత్రణ, గంజాయి అక్రమ రవాణా, నిల్వ, సరఫరా పై నిఘా లో భాగంగా ఎన్టీఆర్ నగర్ లోని అనుమానస్పద ప్రాంతాలను , ఇండ్లను, ఇంటి పరిసరాలను తనిఖీలు నిర్వహించడం జరిగింది. ధ్రువపత్రాలు లేనటువంటి వాహనాలను సిజ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్ ఐపీఎస్ మంచిర్యాల ఏ సి పి ఆర్ ప్రకాష్ మంచిర్యాల పట్టణ ఇన్స్పెక్టర్ ప్రమోద్ కుమార్, మందమర్రి సీఐ శశిధర్ రెడ్డి, ఎస్ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు.



# పవర్ లూమ్ కార్మికులకు వర్కర్స్ టు ఓనర్ పథకం అమలు చేయాలి

### థ్రిఫ్ట్ ఫండ్ పథకంలో అక్రమాలకు తావు లేకుండా నిజమైన కార్మికులకు వర్తింప చేయాలి

### -పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ముశ రమేష్లి



**కరీంనగర్ టౌన్ సెప్టెంబర్ 14( ప్రజా జ్యోతి )**
కరీంనగర్ స్థానిక కోతిరాంపూర్ లోని ముకుంద లాల్ మిశ్రా భవన్ లో పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ కరీంనగర్ జిల్లా 11వ మహాసభలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా హాజరైన రాష్ట్ర అధ్యక్షులు మూసం రమేష్ మాట్లాడుతూ జిల్లాలోని పవర్ లోన్ కార్మికులందరికీ వర్కర్స్ టూ ఓనర్ పథకం అమలు చేయాలని, పైరవీలకు తావు లేకుండా థ్రిఫ్ట్ ఫండ్ పథకం అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేనేత కార్మికుల పట్ల చిన్నచూపు చూస్తున్నాయని, సంక్షేమ పథకాల అమల్లో మొండి చేయి చెబుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు..పవర్లూమ్ కార్మికులందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని, పెన్షన్ పథకం అమలు చేయాలని, వర్కర్స్ నుండి ఓనర్ అర్హత పొందేందుకు రుణ సౌకర్యం కల్పించాలని అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పునూటి శ్రీనివాస్ మాట్లాడుతూ సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులకు థ్రిఫ్ట ఫండ్ అమలు చేయాలని, వర్కర్స్ టు ఓనర్ పథకం వర్తింపచేయాలని జిల్లా జౌళి శాఖ కార్యాలయం ముందు అనేక ఆందోళన కార్యక్రమాలు చేపట్టామని భవిష్యత్తులో పవర్లూమ్ కార్మిక సమస్యలను పరిష్కరించుకునేందుకు ఈ మహాసభల్లో కార్యాచరణ రూపొందిస్తున్నామని అన్నారు. గత మూడు సంవత్సరాల ఉద్యమ చరిత్రను సమీక్షించుకొని భవిష్యత్ ఉద్యమ కర్తవ్యాలు రూపొందిస్తామని అన్నారు.అనంతరం జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారుజిల్లా అధ్యక్షులుగా: మారం పల్లి నాగభూషణం,జిల్లాఉపాధ్యక్షులుగా గుడి కందుల సత్యం, హలో అలా శ్రీశైలం, జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఉప్పునూటి శ్రీనివాస్సహాయ కార్యదర్శిలుగా ఎలిగేటి కృష్ణహరి, సామల శంకర్, జిల్లా కోశాధికారిగా దూడం గంగాధర్,జిల్లా కమిటీ సభ్యులుగా వద్నాల ఒకటేశం,దూస నరసింగం,చిట్యాల సత్యనారాయణ,గుండేటి మల్లేశం, శ్రీనివాస్, తో పాటు 15 మందిని ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రాష్ట్ర అధ్యక్షులు మూషం రమేష్ తెలిపారు.

# గుర్తింపు కార్మిక సంఘం ఐక్య ఉద్యమాలు చేపట్టాలి

### జిఎల్బికేఎస్ గౌరవ సలహాదారు శ్రీనివాస్



**గోదావరిఖని , సెప్టెంబర్ 14(ప్రజా జ్యోతి)**
సింగరేణి కార్మికుల హక్కుల రక్షణ,ఇచ్చిన హామీలు నెరవేర్చడం,సింగరేణి పరిరక్షణ కోసం సంస్థ గుర్తింపు కార్మిక సంఘం కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ఐక్య ఉద్యమాలు చేపట్టాలని జిఎల్బికేఎస్ గౌరవ సలహాదారు శ్రీనివాస్ పిలుపునిచ్చారు.ఆదివారం గోదావరిఖనిలో యూనియన్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదాయ పన్ను రద్దు,పెర్క్స్,సొంత ఇంటి పథకం,నూతన గనులు,వారసత్వ ఉద్యోగాలు,కాంట్రాక్ట్ కార్మికులకు హై పవర్ వేతనాలు,డిస్మిస్ కార్మికులకు ఉద్యోగాలు,ఈపి ఆపరేటర్లు,ట్రేడ్స్ మెన్,సూపర్వైజర్ల ప్రమోషన్స్,మారుపేర్ల కార్మికుల సమస్య ఆప్సెంటిజం పేరుతో డిస్మిస్ అయిన కార్మికులకు వన్ టైం సెటిల్మెంట్ తదితర హామీలేవి అమలుకు నోచుకోలేదని వాపోయారు.అధికారంలో ఉన్న పార్టీలకు అనుచితమైన ప్రాధాన్యత నిస్తూ సింగరేణిలో కార్మిక సంఘాల చట్టబద్ధమైన హక్కులు,గుర్తింపు ప్రాధాన్యతను యాజమాన్యం విస్మరిస్తుందని ఆరోపించారు.కార్మికులు ఎన్నుకున్న గుర్తింపు సంఘానికి కోడ్ ఆఫ్ డిసిప్లేన్ ప్రకారం ఇవ్వాల్సిన గుర్తింపును ఇవ్వకుండా స్ట్రక్చర్ మీటింగ్ లో జరిగిన ఒప్పందాలను అమలు చేయడానికి మొండిగా నిరాకరించటం కార్మిక వ్యతిరేక చర్య అన్నారు.గుర్తింపు సంఘంగా హామీలను అమలు చేయించాల్సిన బాధ్యత ఏఐటియుసి పై ఉందన్నారు.కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయించడానికి ఇప్పటికైనా ఐక్య పోరాటాల నిర్మాణానికి ఏఐటియుసి ముందుకు రావాలని శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు.సింగరేణి యాజమాన్యం కార్మిక సంఘాలను లేకుండా చేసేందుకు కంకణం కట్టుకున్నదని,దీనికి ఎన్నికలను అడ్డ%శీ% పెట్టుకొని ఓడిన కార్మిక సంఘాలకు సభ్యత్వ,గేట్ మీటింగ్ లపై నిషేధాలు విధించిందని విమర్శించారు.గెలిచిన సంఘాలపై ఎన్నో పరిమితులు విధించిందని,నిరంకుశ కోడ్ ఆఫ్ డిసిప్లేన్ ను అడ్డం పెట్టుకొని కార్మిక సంఘాలను దూరం చేసేందుకు పూనుకుందని ఆక్షేపించారు.సింగరేణిలో గని కార్మికులకు ప్రాతినిధ్యం వహిస్తున్న11 కార్మిక సంఘాలకు కార్మిక సంఘాల చట్టం ప్రకారం వర్తించాల్సిన హక్కులు సౌకర్యాలను సైతం నిరాకరించిందన్నారు.సింగరేణిలో గుర్తింపు సంఘంగా ఉన్న ఏఐటియుసితో చేసుకున్న ఒప్పందాలను అమలు చేయకుండా మొండికేస్తుందని, గుర్తింపు సంఘాన్ని విస్మరించి అధికార పార్టీ మద్దతుగా ఉన్న కార్మిక సంఘాలతో మాట్లాడటంలో అంతర్యం ఏమిటని శ్రీనివాస.కోడ్ ఆఫ్ డిసిప్లెన్ పేరుతో జరుగుతున్న కార్మిక సంఘాల నిర్మూలన కుట్రను గుర్తింపు సంఘం ఇప్పటికైనా గమనించాలని సూచించారు.సింగరేణి వేలంపాటలో పాల్గొని గనులను సంపాదించాలని గుర్తింపు,ప్రాతినిధ్య సంఘాలు ప్రభుత్వానికి లేఖ రాయడం వల్ల సింగరేణికి కార్మికులకు ఎంత మాత్రమూ ప్రయోజనం లేదన్నారు.ఒడిశాలో నైని బ్లాక్ లో నలుగురు తప్ప సింగరేణి కార్మికులు ఎంతమంది ఉన్నారని ప్రశ్నించారు.కార్మికులకు ఉద్యోగాలు రాని వేలంపాటను ఆమోదించటం సింగరేణి గని కార్మికులకు ప్రమాదకరమైందని,సింగరేణి గనులు సింగరేణి ద్వారానే తీయాలని ఇందువల్ల ఉద్యోగాలు పెరిగే అవకాశం ఉంటుందన్నారు. యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఐ.కృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిఎల్ బికెఎస్ ప్రధాన కార్యదర్శిజే.సీతారామయ్య,ఏ.వెంకన్న,డి.బ్రహ్మానందం,ఎండి.రా సుద్దీన్,గౌనినాగేశ్వర రావు,ఈ.నరేష్, టి.శ్రీనివాసు,జి. మల్లేష్,ఎస్.నర్సింగం,ఐ.రాజేశం,ఎం.సిద్ధయ్య,కొండపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఇంటింటి సర్వే చేపట్టిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు



**తంగళ్ళపల్లి సెప్టెంబర్ 14: (ప్రజా జ్యోతి)**
టిజిటిడబ్ల్యూఆర్డీసీ మహిళా డిగ్రీ కళాశాల, సిరిసిల్ల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 7 రోజుల ప్రత్యేక శిబిరం మూడవ రోజు కార్యక్రమంగా తంగళ్ళపల్లి మండలం లక్ష్మీపూర్ గ్రామంలో ఇంటింటి సర్వే ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శించి, కుటుంబ సభ్యుల వివరాలు, విద్యా స్థాయిలు, జీవనోపాధి, ఆరోగ్య పరిస్థితులు, ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల వివరాలు సేకరించారు. గ్రామస్తులు సర్వే పట్ల మంచి స్పందన కనబరిచారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ వాణి శ్రీ మాట్లాడుతూఇలాంటి గ్రామ సర్వేలు వాలంటీర్లలో సామాజిక బాధ్యతను పెంపొందిస్తాయని, గ్రామాభివృద్ధికి విద్యార్థుల భాగస్వామ్యం ఎంతో అవసరం అని పేర్కొన్నారు.వాలంటీర్ల చొరవను గ్రామ పెద్దలు, మహిళలు, స్థానిక ప్రజలు ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో కాలేజ్ ఉపాధ్యాయులు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్లు మరియు వాలంటీర్లు పాల్గొన్నారు.

# సమీకృత వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్ ను సద్వినియోగం చేసుకోండి

### సదుపాయాలు పరిశీలించిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

**కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 14, (ప్రజాజ్యోతి)**



పద్మనగర్ లో ఇటీవల ప్రారంభించిన సమీకృత వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్ ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కోరారు. అన్ని వసతులతో విశాలంగా ఉన్నటువంటి మార్కెట్ ను ప్రజలు సందర్శించి అన్ని రకాల వెజ్ నాన్ వెజ్ కొనుగోలు కు ఉపయోగించుకోవాలని రోడ్ల పై కొనుగోలు చేయడం వల్ల ట్రాఫిక్ సమస్యతో పాటు వాహనాల పార్కింగ్ తదితర ఇబ్బందులు తలెత్తుతాయని సమీకృత మార్కెట్ లో అమ్మేవాళ్లకు మరియు కొనుగోలు చేసే వారికి పార్కింగ్ తో పాటు విశాలమైన ఫ్లాట్ ఫామ్స్, మరుగు దొడ్లు అన్ని రకాల సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.కూరగాయల వ్యాపారులు,నాన్ వెజ్ వ్యాపారులు రోడ్డు మీద కాకుండా సమీకృత మార్కెట్లో అమ్మాలని నరేందర్ రెడ్డి సూచించారు.

# మాజీ జెడ్పిటిసి బండారు రామ్మూర్తికి మంత్రి వివేక్ పరామర్శ

**పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), సెప్టెంబర్ 14:**



పెద్దపల్లి మాజీ జెడ్పీటీసీ బండారు రామ్మూర్తి పితృమూర్తి బండారు రామస్వామి ఇటీవల అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి ఆదివారం బండారు రామ్మూర్తి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుడు రామస్వామి చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. రామస్వామి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ కుటుంబ సభ్యులందరికీ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఆచూకీ తెలిస్తే చెప్పండి

**రాజన్న సిరిసిల్ల సెప్టెంబర్ 14( ప్రజా జ్యోతి )**



రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రానికి చెందిన సూత్ర శంకర్ అనే వ్యక్తి వయసు 33, కులం మంగలి, అంబికానగర్ కు చెందిన అతడు ఉదయం 10 గంటల నుంచి కనిపించడం లేదు ఐదు అడుగుల ఎత్తు కోలా ముఖం చామన చాయ రంగులో ఉండి గులాబీ టీషర్టు నీలం రంగు ప్యాంటు ధరించి ఉన్నాడు ఎవరికైనా ఆచూకీ తెలిస్తే పోలీస్ స్టేషన్లో చెప్పాలని లేదా కింద నెంబర్ కు ఫోన్ చేయాలని సి ఐ కృష్ణ తెలిపారు 8712656366, 7680062440

# తంగళ్ళపల్లి మండలంలో స్పెషల్ డ్రైవ్



**తంగళ్ళపల్లి సెప్టెంబర్ 14: (ప్రజా జ్యోతి)**

తంగళ్ళపల్లి మండల కేంద్రంలో ఆదివారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఎస్ఐ ఉపేంద్ర చారి పోలీసు సిబ్బందితో కలిసి వాహనాలను తనిఖీ చేసి 21 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, అలాగే బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన వారిపై 15 కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

# పరామర్శ



**కొనరావుపేట: సెప్టెంబర్.14(ప్రజా జ్యోతి)**

కోనరావుపేట మండలం పల్లిమక్త గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు నందగిరి భూమేష్ గౌడ్ కు గత రెండు రోజుల క్రితం మోకాలికి శాస్త్ర చికిత్స జరగగా సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు వారి వెంట మాజీ సర్పంచ్ కెంద గంగాధర్ గోపు పరశురాములు గ్రామ శాఖ అధ్యక్షులు జిన్నా అనిల్ ఉపాధ్యక్షులు వంగాల శ్రీనివాస్ నందగిరి రఘు గౌడ్ ఫ్యాక్స్ డైరెక్టర్ ఉత్తెం అంజయ్య ఎనగంటి ఆనందం తదితరులు ఉన్నారు

# ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ను సత్కరించిన పొలాస హాస్టల్ పూర్వ విద్యార్థులు



**రాజన్న సిరిసిల్ల సెప్టెంబర్ 14:( ప్రజా జ్యోతి )**

జగిత్యాల నియోజకవర్గంలోని పలు గ్రామాలనుండి వచ్చి పొలాస బిసి హాస్టల్ లో 1985 నుండి చదువుకున్నా పూర్వ విద్యార్థులు " పొలాస హాస్టల్ ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్" గా ఏర్పాటు చేసుకున్నారు. వీరంతా ఆదివారం రోజున జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ను కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా సంజయ్ కుమార్ మాట్లాడుతూ పొలాస హాస్టల్ ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కు పూర్తి సహాయ, సహాకారాలు ఉంటాయని తెలిపాడు. ఈ కార్యక్రమంలో చంద పరమేశ్వర్, సొల్లు సురేందర్, మద్దెల ప్రభు లింగం,చిలివేరి రామచంద్రం,పన్నాల గంగారెడ్డి, కాసినగొట్టు నర్సింగం,కుడుకల లింగారెడ్డి, జుంజురు రాజమోహన్, ఏనుగుల రమేష్,మోర నరేష్,నలువాల మల్లేశం, గుండా భూమయ్య, ఉల్లంగుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పలువురిని పరామర్శించిన ప్రభుత్వ విప్

**కొనరావుపేట: సెప్టెంబర్.14(ప్రజా జ్యోతి)**

కొనరావుపేట మండలం సుద్దాల గ్రామానికి చెందిన అలువాల దేవయ్య,పల్లి పెద్ద భూమయ్య, బోయినిపల్లి మధు సూధన్ రావు,కుంటేల్లి రామస్వామి,ఎరవేల్లి అమూల్య లు ఇటీవల మరణించగా ఆదివారం రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. అతని వెంట కోనరావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు షేక్ ఫిరోజ్ పాషా ఉపాధ్యక్షులు ఉప్పుల గంగాధర్ మాజీ జెడ్పిటిసి గొట్టే రుక్మిణి మాజీ సర్పంచ్ కచ్చకాయల బాలరాజు నీరటి సంజీవ్ బుర్ర రమేష్ సుంకర మహేష్ పరశు రాములు తదితరులు ఉన్నారు



# ప్రముఖ బాలసాహికవేత్త పత్తిపాక మోహన్‌కు అరుదైన గౌరవం





**రాజన్న సిరిసిల్ల సెప్టెంబర్ 14 (ప్రజా జ్యోతి )**

డాక్టర్ పత్తిపాక మోహన్ అనువాదం చేసిన పుస్తకాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేతుల మీదుగా ఆవిష్కరించారు అస్సాంలో అనురాధ శర్మ పూరి రాసిన 400 పేజీల పుస్తకాన్ని తెలుగు సాహిత్య అకాడమీ బాల సాహిత్య పురస్కార అవార్డు గ్రహీత తెలుగు అనువాదకులు సిరిసిల్ల కి చెందిన డాక్టర్ పత్తిపాక మోహన్ అనువదించారు భారతీయ భాషల ఇంద్రధనస్సులో పుస్తకాన్ని ఆవిష్కరించారు సిరిసిల్ల కి చెందిన డాక్టర్ పత్తిపాక మోహన్ అనువాద పుస్తకం భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేతుల మీదుగా ఆవిష్కరణ చేయడం వల్ల పలువు సిరిసిల్ల ప్రాంత కవులు రచయితలు నాయకులు ప్రజలు, హర్షం వ్యక్తం చేశారు

# పట్టపగలే భార్యను కత్తితో పొడిచి హత్య చేసిన భర్త

**- తల్లిదండ్రులను కాదని ప్రేమవివాహం చేసుకున్న భర్త చేతిలోనే హత్యకు గురైన మహిళ**

**- వీధిలో కత్తితో పొడిచి పరారైన నిందితుడు**



**రామగిరి, సెప్టెంబర్ 14 (ప్రజాజ్యోతి) :** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలంలోని పన్నూరు పంచాయతీ పరిధిలో ఆదివారం చోటుచేసుకున్న దారుణం స్థానికులను షాక్‌కు గురి చేసింది. పట్టపగలే భర్త కత్తితో భార్యను పొడిచి హత్య చేసిన ఘటన హృదయ విదారకంగా మారింది. బీమారం మండలంలోని మద్దికల్ గ్రామానికి చెందిన రమాదేవి(30), రామగిరి మండలానికి చెందిన పూసాల కృపాకర్(35) ను ప్రేమించి, తల్లిదండ్రులను కాదనీ 13 ఏళ్ల క్రితం ప్రేమవివాహం చేసుకుంది. దంపతులకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. అయితే కొంతకాలంగా భార్యభర్తల మధ్య కలహాలు ముదిరి, రమాదేవి మంచిర్యాల సున్నంబట్టిలో ఉంటున్న తన తల్లి మేడి కమల వద్ద ఉంటుంది. ఈ క్రమలో నెల రోజుల తర్వాత ఆదివారం భర్త ఇంటికి వచ్చిన రమాదేవితో మళ్లీ వాగ్వాదం తలెత్తగా ఆవేశానికి లోనైన కృపాకర్ ఇంటి ముందు వీధిలోనే రమాదేవిపై కత్తితో విచక్షణ రహితంగా దాడి చేసి, అక్కడికక్కడే హతమార్చాడు. అనంతరం నిందితుడు అక్కడి నుంచి పారిపోయాడు. ఘటన సమయంలో ఇంట్లో ఉన్న కృపాకర్ తల్లిదండ్రులు చిన్నారులను వెంట తీసుకుని అక్కడి నుంచి వెళ్లిపోయారు. సమాచారం అందుకున్న గోదావరిఖని ఏసీపీ మడత రమేష్ సంఘటన స్థలానికి చేరుకొని, రామగిరి ఎస్ఐ టి.శ్రీనివాస్ తో వివరాలు సేకరించారు. పోలీసులు పంచనామ అనంతరం మృతదేహాన్ని పెద్దపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. నిందితుడు కృపాకర్ నీ పట్టుకునేందుకు గాలింపు చర్యలు ముమ్మరం చేశారు.

# 4 దశాబ్దాలుగా మానవ సేవే మాధవ సేవగా రోటరీ క్లబ్ సేవలు

## ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్




**జగిత్యాల టౌన్, సెప్టెంబర్ 14,ప్రజాజ్యోతి**
జగిత్యాల పావని కంటి ఆసుపత్రి ఆపి,రోటరీ క్లబ్ జగిత్యాల వారి ఆధ్వర్యంలో జగిత్యాల నియోజకవర్గానికి చెందిన నిరుపేదలు 22 మందికి ఉచిత కంటి శస్త్ర చికిత్సలు చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్.అనంతరం వారికి ఉచిత కంటి అద్దాలు,మందులు పంపిణీ చేశారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవ గా భావిస్తా.రోటరీ క్లబ్ స్వచ్ఛంద సంస్థ గత 40ఏండ్లుగా అనేక స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహిస్తు వస్తుంది.రోటరీ క్లబ్ సేవలు అభినందనీయం ఆదర్శనీయం.నివారించే అంధత్వం ప్రపంచంలో సగం భారత దేశం లో ఉంది.జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రి కంటి శస్త్ర చికిత్స కోసం మైక్రో శస్త్ర చికిత్స మిషన్ ను ఏర్పాటు చేయటం జరిగింది కంటి వైద్యులు కూడా ఉన్నారు ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రి సేవలు ఉపయోగించుకోవాలి.రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని రాయికల్ జగిత్యాల లో క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తున్నాం.ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ మంచాల కృష్ణ ,రోటరీ క్లబ్ సభ్యులు చారి,కొత్త ప్రతాప్,సిరిసిల్ల శ్రీనివాస్ జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సభ్యులు టివి సూర్యం,డా. వెంకటేశ్వర్ ,డా.ధీరజ్,డా .విజయ్,కరవత్తుల భూమన్న, ఎన్నాకులఅశోక్,మాజీ వైస్ ఎంపీపీ సురేందర్,s ొలగని సత్యం,మాజీ సర్పంచ్ శ్రీనివాస్,మాజీ కో ఆప్షన్ సభ్యులు శ్రీనివాస్,పాలోజి సత్యం,శేఖర్,ఆసుపత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పలుకులో ప్రేమ సహాయం గుర్తుండిపోతుంది, గాయం మరువలేం

## మాట మానవతకు ప్రతిబింబం సహాయం పరమౌషధం, గాయం పరమశాపం



**గొల్లపల్లి, సెప్టెంబర్, సోమవారం 15 (ప్రజా జ్యోతి):** మనిషి జీవితంలో మాటలకు, సహాయానికి అపారమైన శక్తి ఉంది. మన మాటల్లో ఇష్టాన్ని, మన కళ్ళల్లో కష్టాన్ని గుర్తించి అర్థం చేసుకున్నవారే నిజమైన ఆత్మీయులు. మనం పంచే మాటల్లో సానుభూతి ఉంటే అవి పూవులా హృదయాన్ని తాకుతాయి. మనం పలికే వాక్యాల్లో కఠినత ఉంటే అవి ముళ్లా గుచ్చుతాయి. అందుకే సనాతన ధర్మం చెబుతుంది వాక్కే దేవతా స్వరూపమని, మాటలు దేవుని వరమని. మనం వాటిని ఎలా ఉపయోగిస్తామన్నదానిపైనే అవి ఔషధమవుతాయా లేక శాపమవుతాయా అన్నది ఆధారపడి ఉంటుంది.జీవితంలో మనిషి గురించి మరొక మనిషికి ఎప్పటికీ మరచిపోలేని రెండు విషయాలు ఉంటాయి. ఒకటి చేతితో చేసిన సహాయం. సహాయం చిన్నదైనా, పెద్దదైనా అది శాశ్వత ముద్ర వేస్తుంది. ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం, కష్టంలో ఉన్నవారికి చేయి అందించడం, అవసరమైన వారికి సాయం చేయడం ఇవన్నీ దేవుని పూజలకంటే గొప్పవే. ఎందుకంటే వేదాలు చెప్పినట్లు "పరమేశ్వరుని సేవ మానవసేవలోనే దాగి ఉంటుంది." ఈ సహాయం మాత్రమే జీవితాంతం గుర్తుండిపోతుంది.రెండవది మాటలతో మనసుకు చేసిన గాయం. గాయం ఒక క్షణంలోనే జరుగుతుంది, కానీ దాని బాధ సంవత్సరాల తరబడి మనసులో మిగులుతుంది. ఒకరిని అవమాని ంచడానికి, చిన్నచూపు చూడడానికి లేదా దూషించడానికి పలికిన మాటలు క్షణాల్లో సంబం ధాలను కూలగొడతాయి. సంబంధాల బంధంలో ఎప్పటికీ మానని పగుళ్లు పుడతాయి. అందుకే పెద్దలు ఎప్పుడూ అన్నారు %-% "మాట వజ్రం కంటే పదునైనది, బాణం కంటే వేగమైనది."మన మాటలు మనిషి మనసును గెలుచుకోవచ్చు, లేక గాయపరచవచ్చు. మన సహాయం మనిషి హృదయంలో శాశ్వత ముద్ర వేసే శక్తి కలిగి ఉంటుంది. అందువల్ల మనం జీవితంలో ప్రతిదీ జాగ్రత్తగా చేయాలి. "పలుకులో ప్రేమ, పనిలో దయ, హృదయంలో కరుణ" ఉంచినప్పుడే మానవుడు నిజమైన మానవుడవుతాడు. ప్రతి మనిషి తన వాక్కు, తన సహాయం ద్వారా సమాజానికి వెలుగుని పంచగలడు. అదే సమయంలో తన కఠిన మాటలతో చీకటిని సృష్టించగలడు. కాబట్టి మన మాటలను పువ్వులా సువాసనతో, మన చేతులను సేవలతో, మన హృదయాన్ని దయతో నింపుకోవడం ప్రతి ఒక్కరి ధర్మం. ఇదే సనాతన ధర్మం బోధిస్తున్న శాశ్వత సత్యం.అనంతుల భూమయ్య సామాజికవేత్త

# రాష్ట్ర స్థాయి కరాటే పోటీలలో పథకాలు సాధించిన మెట్ పల్లి కరాటే విద్యార్థులు



**మెట్ పల్లి, సెప్టెంబర్ 14, ప్రజా జ్యోతి ప్రతినిధి :** ఆదివారం రోజున మహాలక్ష్మీ గార్డెన్ కరీంనగర్ జిల్లా లో ఛాంపియన్స్ కరాటే దు అకాడమీ తెలంగాణా స్టేట్ ఆర్గనైజర్ ప్రసన్న కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన సౌత్ ఇండియా కరాటే ఛాంపియన్ షిప్ 2025 పోటీలలో జె.కె.ఏ ఇండియా షోటోకాన్ కరాటే అసోసియేషన్ జగిత్యాల జిల్లా నుండి 16 మంది విద్యార్థులు పాల్గొన్నారు. అందులో మెట్ పల్లి కి చెందిన 16 మందికి కరాటే విద్యార్థులు వివిధ విభాగాల్లో 6 బంగారు పథకాలు, 2 వెండి పథకాలు, 8 కాంస్య పథకాలు గెలుపొందారు. అలాగే అత్యధిక బంగారు పథకాలు సాధించినా వంశీనాయుడు మాస్టర్ కరాటే అసోసియేషన్ కు ఓవరాల్ ఛాంపియన్ షిప్ కప్ కైవసం చేసుకున్నారు.అనంతరం టోర్నమెంట్ ఆర్గనైజర్ ప్రసన్నకృష్ణ చేతులమీదుగా విద్యార్థులకు పథకాలు, ప్రశంసా పత్రాలు అందజేసారు. వివిధ జిల్లాల నుండి 400 మంది కరాటే విద్యార్థులు ఈ టోర్నమెంట్ లో పాల్గొన్నారని జిల్లా ప్రధాన కరాటే శిక్షకులు మాస్టర్ ప్రవీణ్ కుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ ఎం.ఎల్.ఏ గంగుల కమలాకర్, కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి వెలిచెల రాజేందర్ రావు టోర్నమెంట్ చీఫ్ ఆర్గనైజర్ ప్రసన్నకృష్ణ, ప్రభాకర్ జిల్లా ప్రధాన కరాటే శిక్షకులు మాస్టర్ ప్రవీణ్ కుమార్, కరాటే మాస్టర్లు వంశీనాయుడు, కరాటే విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

# జర్నలిస్టులను తిట్టిన బెదిరించిన 5 సం. కఠిన కారాగార శిక్ష, 50,000 వేల జరిమాన : సుప్రీంకోర్టు తీర్పు



**జగిత్యాల, సెప్టెంబర్, 14, ప్రజా జ్యోతి**
దేశంలోని వర్కింగ్ జర్నలిస్టులు. పాత్రికేయులను బెదిరించిన తిట్టిన లేదా కొట్టిన రూ.50 వేల జరిమానా ఐదేళ్ల కఠిన కారాగార శిక్షకు వారు అర్హులవుతారని సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది.ఈ మేరకు ఓ కేసు విచారణ సందర్భంగా స్పష్టం చేసింది ఈ తీర్పుతో పలువురు జర్నలిస్టులు తమ వృత్తిపరంగా ఎలాంటి భయాందోళనకు గురికా కుండా నిర్భయంగా ప్రజలకు వాస్తవ సమాచారం అందించే అవకాశం ఉంటుందని పలు జర్నలిస్టు సంఘాల నేతలు సీనియర్ జర్నలిస్టులు ఈతీర్పును ఆహ్వానించారు.అలాగే రాజకీయ నాయకుల నుండి ఒక్కింత రక్షణగా సుప్రీంకోర్టు వారి ఈతీర్పు ఉంటుందని సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు.

# ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్‌ను కలిసిన నవదుర్గ సేవా సమితి సభ్యులు



**జగిత్యాల, సెప్టెంబర్ 14,ప్రజాజ్యోతి**
జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ని కలిసిన నవదుర్గ సేవా సమితి సభ్యులు.నవదుర్గ సేవా సమితి ట్రస్ట్ జగిత్యాల వారి ఆధ్వర్యంలో గోవింద్ పల్లి నవదుర్గ పీఠ క్షేత్రం దుర్గ శరన్నవరాత్రి ఉత్సవ ఆహ్వాన పత్రికను ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ కి అందజేశారు.

# సూర్య దేవాలయం లో ప్రత్యేక పల్లకి సేవ



**జగిత్యాల టౌన్, సెప్టెంబర్14,ప్రజాజ్యోతి**
జగిత్యాల పట్టణంలోని చింతకుంట సమీపంలో కొలువై ఉన్న శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో ప్రత్యేక పల్లకి సేవను 2025సెప్టెంబర్ 14 ఆదివారం (భానువాసరే ) భాద్రపద మాసం శుక్ల పక్షం సప్తమి పర్వదినం సందర్భంగా ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు చిలుకముక్కు నాగరాజు మాట్లాడుతూ ఆదివారం సూర్య భగవానుని ప్రత్యేక దినంఆదివారం హిందూసాంప్రదాయంలో సూర్య భగవానుని (సూర్యుని)కి అంకితమైన పవిత్రమైన రోజు ఈ రోజు సూర్యదేవుని ఆరాధించడం వల్లఆరోగ్యము,ఆయుష్మానుభవం, విజయం, ధనం, మరియు ప్రసిద్ధి లభిస్తాయని విశ్వాసం ఉంది.అష్టమిపర్వదినంపురస్కరించుకొని శ్రీసూర్యధన్వం తరిదేవాలయ ములో శ్రీ సూర్య భగ వానుకి, ప్రత్యేక పూజల అనంతరం ప్రత్యేక పల్లకి సేవనిర్వహించారు ఈ కార్యక్రమములో ఫౌండర్ చైర్మెన్ డాక్టర్ వడ్ల గట్ట రాజన్న, వోడ్నాల శ్రీనివాస, మేనేజింగ్ ట్రస్ట్ గట్టు రాజేందర్, భారతాల రాజసాగర్, పెద్ది శ్రీనివాస్, మల్లారెడ్డి, కోటగిరి శ్రీనివాస్, రాజేష్, దనూరి సాయి కృష్ణ, ఏలిమిల్ల సత్యనారాయణ మాధవి, చెన్నూరి శ్రీధర్, అర్చకులు ప్రణయ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.ల

# జగిత్యాల డి మార్ట్‌లో మోసం

**లీటర్ బోర్డ్ పెట్టి బిల్లింగ్ లో 0.850అమ్ముతూవినియోగదారుల ను మోసం చేస్తున్న డి మార్ట్మోసం మింగొద్దు హక్కుల కోసం వినియోగదారులు లేవాలి!**



**జగిత్యాల టౌన్, సెప్టెంబర్14,ప్రజాజ్యోతి**

జగిత్యాల పట్టణము లోడీమార్ట్‌లో సఫ్ఓల అక్టీవ్ ఆయిల్ ను ఒక లీటర్ నూనె ధర బోర్డ్ పెట్టి 0.850 గ్రామ్ లు ఇస్తూ వినియోగదారుల ను మోసం చేస్తున్న సంఘటన జగిత్యాల డి మార్ట్ లో చోటుచేసుకుంది లీటర్ అంటూ బోర్డు పెట్టి కేవలం0. 850 గ్రామ్స్ నే లీటర్ల లాగా అమ్ముతున్న ఘటన వినియోగదారుల్లో ఆగ్రహం రేకెత్తిస్తోంది. ఇలాంటి సందర్భాల్లో స్పష్టత అడిగితే మేనేజర్ వెంకటేశ్ నిర్లక్ష్యంగా సమాధానమిస్తూ అవసరం అయితే పోలీసులకు కాపాలెంట్ చేసుకోండి వేట్స్ అండ్ మేజర్ మెంట్స్ వాళ్లకు కాపాలెంట్ చేసుకోండి అని నిర్లక్ష సమదాన్ని ఇచ్చారు కౌస్టమర్ వీడియో స్టేట్‌మెంట్ ఇవ్వండి అంటే ఇవ్వం అని తప్పించుకోవడం మరింత అనుమానాలు కలిగిస్తోంది.ఒక లీటర్ అని చెప్పి తక్కువ పరిమాణంకు బిల్ మరియు సరుకు ఇవ్వడం బి ఎన్ ఎస్ సెక్షన్ 316 ప్రకారం స్పష్టమైన చీటింగ్ అవుతుంది అలాగే నిజమైన పరిమాణాన్ని దాచిపెట్టి తప్పుడు సమాచారం ఇవ్వడం బి ఎన్ ఎస్ సెక్షన్ 318 ప్రకారం మరో క్రిమినల్ అపరాధం అవుతుంది అని కస్టమర్ బి.సురేష్ తెలిపారు

# బాల్య వివాహాల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత

**చిల్డ్రన్ సహాయ వెల్ఫేర్ ఎన్జీవో కౌన్సిలర్ కడారి లత**



**ఎండపల్లి సెప్టెంబర్ 14 (ప్రజాజ్యోతి) :**

బాల్య వివాహాలకు వ్యతిరేకంగా సెప్టెంబర్ 12నుండి 14వరకు ప్రపంచవ్యాప్తంగా 39దేశాలలో వివిధ మత పెద్దలతో బాల్యవివాహాల నిర్మూలన కోసం జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్ అవగాహన కార్యక్రమాలు చేపట్టిందని దీనిలో భాగంగా జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం ముంజంపల్లి, శానబండ స్థానిక చర్చిలలో బాల్య వివాహాల నిర్మూలన పై జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ సహాయ వెల్ఫేర్ ఎన్జీవో కౌన్సిలర్ కడారి లత ఆధ్వర్యంలో ఆదివారం అవగాహన కల్పించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ...బాల్య వివాహాల నిరోధక చట్టం- 2006 ప్రకారం 18సంవత్సరాల లోపు అమ్మాయికి 21సంవత్సరంలోపు అబ్బాయికి వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని అందుకు 2సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ. 1లక్ష రూపాయల వరకు జరిమానా విధించబడునని, బాల్యవివాహాల వల్ల పిల్లలకు భవిష్యత్తులో మానసిక శారీరక ఎదుగుదల ఆగిపోతుందని అలాగే ప్రభుత్వం నుంచి ఇచ్చే ప్రోత్సాహాలు కల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ వంటి పథకాలు వర్తించవని జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్ సహాయ వెల్ఫేర్ ఎన్జీవో కౌన్సిలర్ కడారి లత తెలిపారు. అనంతరం బాల్య వివాహాలు జరుపబోమని ప్రతిజ్ఞ చేయించారు. అలాగే బాల్యవివాహాలు ఇచ్చట జరుపబడవు అనే బోర్డ్స్ బిగించారు. బాల్య వివాహాలు జరుగుతున్నట్లు సమాచారం తెలిసినట్లయితే ఉచిత ఫోన్ నెంబర్ చైల్డ్ హెల్ప్ లైన్ 1098కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముంజంపల్లి స్థానిక చర్చ్ పాస్టర్ యోహన్, శానబండ స్థానిక చర్చ్ పాస్టర్ రాజేందర్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఆదివారం అంబేద్కర్ స్మరణం



**జగిత్యాల, టౌన్, సెప్టెంబర్,14, ప్రజా జ్యోతి :**

జగిత్యాల కేంద్రంలో ఆదివారం ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్, హైదరాబాద్ కార్యవర్గసభ్యుడు డిక్కి,జిల్లా కోఆర్డినేటర్ నల్ల శ్యామ్ ఆధ్వర్యంలో డా. బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి మ్యాదరి అశోక్, న్యాయవాది, బీజేపీ ఉపాధ్యక్షులు పూల మాలతో నివాళ్లు అర్పించి సేవలను స్మరించారు. అంబేద్కర్ దేశానికి అందించిన అమూల్యమైన సేవలు సమానత్వం, న్యాయం సామాజిక సంస్కరణలో వారి ఆలోచనలు, ఆశయాలను, ఆదర్శల ద్వారా భవిష్యత్ తరాలు స్ఫూర్తి పొందటంతో పాటు స్మరించుకోవాలని కార్యక్రమం ప్రతి ఆదివారం నిర్వహిస్తున్నామని నల్ల శ్యామ్ తెలిపారు.అంబేద్కర్ రాజ్యాంగం రాయకుంటే పీడిత వర్గాలు అన్ని అడవుల్లో పశువుల కాపరులుగా మిగిలిపోయేవారని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి అశోక్ మాట్లాడుతూ ప్రాచీన భారత దేశంలో స్త్రీలకు గౌరవం, మర్యాద, అధికారం అనే అంశాల పట్ల విమర్శలు ఉండేవి అంబేద్కర్ గత చరిత్రను గమనించి భవిష్యత్తు భారతంలో మహిళలు గౌరవించబడాలని అన్ని రంగాల్లో భాగస్వామ్యం కల్పించాలని రాజ్యాంగంలో పొందుపరిచి చట్టం ద్వారా రక్షణలు రూపొందించుటకు దారి చూపారు. అలా దేశ ప్రథమ పౌరురాలు ద్రౌపది ముర్ము రాష్ట్రపతిగా ఉన్నారు. దేశ రాజధాని ముఖ్యమంత్రి ఒక మహిళా, దేశ ఆర్థిక మంత్రివర్యులు ఒక స్త్రీ ఉన్నారంటే అంబేద్కర్ దార్శణికత ఎంత గొప్పదో అర్థం చేసుకోవచ్చని అన్నారు. అంబేద్కర్ కు ఆర్థిక, రాజకీయ, సామాజిక రంగాల్లో అన్ని వర్గాలు ఎదగాలని వారి సిద్ధంతం అని తెలిపారు. దేశంలో కుల వివక్ష ఉన్నన్ని నాళ్ళు రిజర్వేషన్స్ ఉంటాయని పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమం నిర్వహిస్తున్న నల్ల శ్యామ్ అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మద్దెల నారాయణ, మేనేని రవీందర్ రావు మనం జిల్లా స్థాపర్, కాయితి శ్రీనివాస్,కూర్మాచలం ఉమామహేష్ న్యాయవాది, ఆనంతుల కాంతారావు ఎడిటర్ తెలంగాణ శక్తి, తక్కళ్ల దేవయ్య ఎడిటర్ మట్టిపూలు, రాగం రమేష్ నేటికేసరి జిల్లా స్థాపర్,బాసమల్ల చంద్రశేఖర్, పల్లె రవి, దాసండ్ల కమలాకర్, సంకె మహేష్, చెనల్ల సుమన్,నల్ల సురేష్,బెత్తపు శ్రీనివాస్, మ్యాకల పరమేశ్వర్, కోడిపల్లి విష్ణువర్ధన్,దాసరి లచ్చయ్య,కండ్లే పెద్దలక్ష్మణ్, పల్లె జలందర్,కొక్కు గంగాధర్ బిజెపి పట్టణ అధ్యక్షులు, ఆముద రాజు పట్టణ ప్రధాన కార్యదర్శి, ముద్దమళ్ళ గంగాధర్, ఇట్యాల రాము పట్టణ ఉపాధ్యక్షులు, మద్రిపల్లి సాగర్ కోశాధికారి, గాదాసు రాజేందర్ ఉపాధ్యక్షులు, ముద్దం గంగారెడ్డి కార్యదర్శి, గద్దల లక్ష్మి కార్యదర్శి, కడార్ల లావణ్య,ముద్దమళ్ళ ప్రభాకర్,తదితర అంబేద్కర్ వాదులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# రక్తదానమే ప్రాణదానం డిప్యూటీ డిఎం హెచ్ వో డా నీలారపు శ్రీనివాస్

**-రక్త దాతలకు ఐఎంఏ జగిత్యాల తరపున ప్రశంసా పత్రాలు**

**-ప్రజలకు అందుబాటులో రక్తదాతలు అత్యంత కీలకం ఐఎంఏ అధ్యక్షులు డా హేమంత్**

**-మూడు నెలలకు ఒకసారి రక్తదానం చెయ్యండి : ఐఎంఏ ప్రధాన కార్యదర్శి డా ఆకుతోట శ్రీనివాస్**



**జగిత్యాల, సెప్టెంబర్ 14,(ప్రజాజ్యోతి)**

రక్తదానం ద్వారా మనం మరొకరి ప్రాణాన్ని కాపాడిన వారిమి అవుతామని రక్త దానం చేయడం ప్రాణదానంతో సమానమని డిప్యూటీ డిఎం హెచ్ వో డాక్టర్ నీలారపు శ్రీనివాస్ పేర్కొన్నారు. మల్యాల లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఐఎంఏ జగిత్యాల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ రక్తదాన శిబిరాన్ని వారు ప్రారంభించారు. సమాజంలో రక్తదానం చేయాలనే అవగాహన రావాలని దాని కొరకు ఐఎంఏ ద్వారా ఇటువంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని డిప్యూటీ డిఎం హెచ్ వో డాక్టర్ నీలారపు శ్రీనివాస్ కోరారు. సీజనల్ వ్యాధుల సందర్భంగా వచ్చే జ్వరాలలో చాలామందికి రక్త కణాలు ఎక్కించాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఆ సందర్భంలో జిల్లాలో కొరత లేకుండా ఉండాలంటే రక్తదానం పట్ల మరింత అవగాహన పెంపొందాలని డిప్యూటీ డిఎం హెచ్ వో డాక్టర్ నీలారపు శ్రీనివాస్ కోరారు. వైద్యుని అందుబాటు ఎంత ముఖ్యమో అవసరమైన సమయంలో రక్తం లభ్యత కూడా అంతే ముఖ్యమని, ప్రజలకు అందుబాటులో రక్తదాతలు ఉన్నట్లయితే వారు ప్రాణదాతలుగా మారుతారని ఐఎంఏ జగిత్యాల అధ్యక్షులు డాక్టర్ గూదూరి హేమంత్ పేర్కొన్నారు.ప్రతి మనిషి ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయడం ద్వారా తన ఆరోగ్యాన్ని మరింత మెరుగుపరచుకోవచ్చని ఐఎంఏ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆకుతోట శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఐఎంఏ ఆధ్వర్యంలో ప్రతినెల ఒక రక్తదాన శిబిరాన్ని నిర్వహించడానికి కంకణ బద్దులై ఉన్నట్లు ఐఎంఏ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆకుతోట శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.ఈ రక్తదాన శిబిరంలో మల్యాల, పరిసర గ్రామాలకు చెందినటువంటి 27 మంది యువత ఉత్సాహంగా పాల్గొని రక్తాన్ని దానం చేయడం జరిగింది. వారందరికీ ఐఎంఏ జగిత్యాల తరపున ప్రశంసా పత్రాలను అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఐఎంఏ జగిత్యాల కోశాధికారి డాక్టర్ కోటగిరి సుధీర్ కుమార్, ఐఎంఏ వైద్యులు డాక్టర్ వద్లూరి శ్రావణ్ కుమార్, డాక్టర్ అగంతపు నరేష్, డాక్టర్ ఇనుగుర్తి రాజశేఖర్ , బ్లడ్ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు

## నేడు టౌన్ 3 సెక్షన్ పరిధిలో

# విద్యుత్ సరఫరా నిలిపివేత

**జగిత్యాల టౌన్, సెప్టెంబర్14, ప్రజాజ్యోతి**

జగిత్యాల పట్టణములోనితీన్ కని చౌరస్తా ఏరియా లో రోడ్ క్రాసింగ్ కొత్త లైన్ మరియు ట్రాన్స్ఫార్మర్ అమర్చే పనిలో భాగంగా 2025 సెప్టెంబర్15 సోమవారం రోజునఉదయం 09.00 గంటల నుండి 11.00 గంటల వరకు తీన్ కని చౌరస్తా,పెద్ద మసీదు, కటికే వాడ ,మంచి నీళ్ళబావి,ఇస్లాంపుర, గాంధీనగర్, తెనుగువాడ,దగ్గులమ్మగుడి,ఉస్మాన్ పుర,మహబూబ్,రహ్మత్ పుర,జెండా మహిళ,ప్యారా బాయ్, గోరేమియా, ఖిలా గడ్డ తులసి నగర్ ఏరియాలో విద్యుత్ సరఫరా 2025 సెప్టెంబర్15 సోమవారం రోజున ఉదయం 9:00 గంటల నుండి 11:00 గంటల వరకు అంతరాయం ఏర్పడుతుంది కావున వినియోగదారులు గమనించి మాతో సహకరించ గలరు అని కె . గంగారం డివిజనల్ ఇంజినీర్ జగిత్యాల వారు తెలిపారు



# పదహారవ రోజుకు చేరుకున్న అష్టాదశ పురాణం



**జగిత్యాల టౌన్, సెప్టెంబర్14,ప్రజాజ్యోతి**
జగిత్యాల జిల్లా కేంద్రంలోని ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రం గీత భవన్ లో అంగరంగ వైభవంగా జరుగుతున్న అష్టాదశ పురాణ మహా యజ్ఞం 2025 సెప్టెంబర్14 ఆదివారం రోజువరకు16వరోజుకుచేరింది అలాగే ప్రతి ఆదివారం జరిగే సత్సంగం, లలితా సహస్ర నామ పారాయణం, విష్ణు సహస్ర నామ శ్లోకాలు, భగవద్గిత శ్లోకాలు, హారతి అనంతరం, గరుడ పురాణం ను మంచిర్యాల వాస్తవ్యులు 200 సప్తాహా లు పూర్తి చేసుకున్న బ్రహ్మశ్రీ బుర్రా భాస్కర శర్మ ఆదివారం రోజు గరుడ పురాణం లోని వివిద గట్టాలను వివరించారు. ఈ సందర్భంగా పాంపట్టి రవీందర్ మాట్లాడుతూ గరుడ పురాణం ప్రతి ఒక్కరు తప్పనిసరిగా వినాలని ఈ గరుడ పురాణం వినడం వల్ల మోక్షం లభిస్తుందని ఆచార్యులు గరుడ పురాణం లోని వివిధ ఘట్టాలను కండ్లకు కట్టినట్టుగా హృదయాలకు హత్తు కునేలా వివరిస్తున్నారని అన్నారు అలాగే సామాజిక కార్యకర్త తవుటు రాంచంద్రం మాట్లాడుతూ గరుడ పురాణంలో మానవ జీవితానికి సంబంధించిన అనేక విషయాలు ఉన్నాయని జీవి పుట్టుక నుండి చనిపోయే వరకు చేసిన కర్మలను ఏ విధంగా అనుభవించాలో బుర్రా భాస్కర శర్మ చక్కగా వివరించారని తెలిపారు గరుడ పురాణం వింటూ శ్రోతలు మై మరచి లీనమై వింటున్నారు ఈ అష్టాదశ పూరణము వలన భక్తులు మాతలతో గీతా భవనం ప్రాంగణం కిక్కిరిసి పోయింది ఈ కార్యక్రమం లో నిర్వాహకులు గంప రజిని, నార్ల రజిని, పాత రాధ,కార్యక్రమం సమన్వయకర్త,ప్రముఖ వ్యాక్యాత,వ్యాపార వేత్త,గీత భవన్ కార్యదర్శి,పాం పట్టి రవీందర్, సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం భక్తులు.మాతలు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులు అవసరం మేరకే యూరియా కొనుగోలు చేయాలి

## జిల్లా వ్యవసాయాధికారి భాస్కర్

**కొడిమ్యాల,సెప్టెంబర్ 14,(ప్రజాజ్యోతి):**
రైతులు అవసరం మేరకే యూరియాను కొనుగోలు చేయాలని జిల్లా వ్యవసాయాధికారి భాస్కర్ అన్నారు.ఆదివారం మండల కేంద్రంలోని సొసైటీని,తిర్మలాపూర్ సొసైటీ పరిధిలో గల కోనాపూర్ గోడౌన్ ను సందర్శించారు.శనివారం 107.57 మీటర్ల యూరియా సరఫరా కాగా యూరియా అమ్మకాలను పరిశీలించి రైతులందరికి యూరియా అందేవిదంగా చర్యలు తీసుకుంటామన్నారు.అవసరం మేరకే రైతులు యూరియా తీసుకెళ్లాలని,అధిక మొత్తంలో యూరియా నిల్వ చేసి రైతులు ఇబ్బందులు పడొద్దని పేర్కొన్నారు.ఇక నుండి ఎలాంటి అంతరాయం లేకుండా యూరియా సప్లై ఉంటుందని



తెలిపారు.మండల వ్యవసాయాధికారి జ్యోతి,సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

## నేటి వెంకటాపూర్ తహసిల్దార్ కార్యాలయ

# ముట్టడిని విజయవంతం చేయండి

**- ఎంఎస్పీ జిల్లా కార్యదర్శి, వెంకటాపూర్ మండల ఇంచార్జి కాడపాక శ్యామ్ మాదిగ**



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):**
ములుగు జిల్లా వెంకటాపూర్ తహసిల్దార్ కార్యాలయం ముందు మహాధర్నా ముట్టడి కార్యక్రమాన్ని వికలాంగులు చేయూత పెన్షన్ దారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఎంఎస్పీ ములుగు జిల్లా కార్యదర్శి,వెంకటాపూర్ మండల ఇంచార్జి కాడపాక శ్యామ్ మాదిగ పిలుపునిచ్చారు. ఆదివారం ములుగు జిల్లావెంకటాపూర్ మండలకేంద్రంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా కాడపాక శ్యామ్ మాదిగ మాట్లాడుతూ..గత 22 నెలలుగా పెన్షన్ల పెంపు కోసం ఎదురుచూస్తున్న వికలాంగులు,వృద్ధులు, వితంతువులు ఇతర పెన్షన్ దారులకు మొండి చెయ్యి చూపిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ మూల్యం చెల్లించుకోక తప్పదని అన్నారు.2023 ఎన్నికల సందర్భంగా పెన్షన్ దారుల ఓట్లను దండుకోవాలనే ఉద్దేశంతో రేవంత్ రెడ్డి తాము అధికారంలోకి వచ్చిన మొదటి నెలలోనే వికలాంగులకు రూ.6000/- వృద్దులు వితంతువులు ఒంటరి మహిళలతో పాటు ఇతర పెన్షన్ దారుల పెన్షన్ రూ.4000/- పెంచుతామని హామీ ఇచ్చారు.రేవంత్ రెడ్డిని నమ్మి ఓట్లేసిన పెన్షన్ దారులను ముఖ్యమంత్రి పదవిలో కూర్చున్న తరువాత నేటికి పెన్షన్లు పెంచకుండా మోసంచేశారని అన్నారు.భూస్వాములకు రైతుబంధు,రైతు రుణమాఫీ చేస్తున్న రేవంత్ ప్రభుత్వం అత్యంత పేదలు,ఏఆధారం లేని వారైనా వికలాంగులు వృద్ధులు వితంతువుల పెన్షన్ ఎందుకు పెంచడం లేదని ప్రశ్నించారు.ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేని రేవంత్ రెడ్డి అసమర్థ ముఖ్యమంత్రిగా మిగిలి పోయే ప్రమాదముందని అన్నారు.ఇప్పటికే మంద కృష్ణ మాదిగ పలుసార్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినా కూడా చలనం లేదని అన్నారు.అందుకే ఇక ప్రత్యక్ష పోరాటంలోకి పెన్షన్ దారులు వచ్చారని అన్నారు.ఎంఎస్పీ జిల్లా కార్యదర్శి,వెంకటాపూర్ మండల ఇంచార్జి కాడపాక శ్యామ్ మాదిగ ఆధ్వర్యంలో ఈనెల15న తెలంగాణరాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో తహశీల్దార్ కార్యాలయాల ముట్టడి చేపడతామని అన్నారు. అలాగే ఈనెల 20న అన్ని గ్రామ పంచాయితీల వద్ద మహాదీక్షలు చేపడతామని అన్నారు.ఈ కార్యాచరణను పెద్ద ఎత్తున జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. తక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వం పెన్షన్లు పెంచాలని,అలాగే కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.లేనియెడల ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

# తహసీల్దార్ కార్యాలయం ముట్టడిని విజయవంతం చేయాలి



**కొడిమ్యాల,సెప్టెంబర్ 14,(ప్రజాజ్యోతి):**
రాష్ట్ర ఎమ్మార్పీఎస్ ఆదేశాల మేరకు ఈ నెల15 న నిర్వహించే తహసీల్దార్ కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు సురుగు శ్రీనివాస్ డిమాండ్ చేశారు.ఆదివారం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బండారి నరేష్ ఆధ్వర్యంలో మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 22 నెలలు గడుస్తున్నా దివ్యా%శీ%గులకు రూ.6వేల పింఛన్,చేయూత పెన్షన్ దారులకు రూ.4వేల పెన్షన్ ఇవ్వడం లేదని విమర్శించారు.15న దివ్యా%శీ%గుల పెన్షన్ దారులతో తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో అరుణ్,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అన్నప్రసాద వితరణ



**జగిత్యాల, సెప్టెంబర్14, ప్రజాజ్యోతి**
జగిత్యాల పట్టణములో కొలువై ఉన్న కోరిన కోరికలు తీర్చే అమ్మ అందరిని చల్లని చూపుతో కాపాడుతున్న శ్రీ లోకమాత పోచమ్మ తల్లి ఆలయ 63 వ వార్షికోత్సవం సందర్భంగా వచ్చిన ఒడి బియ్యంలతో ఘనంగా అన్నప్రసాద వితరణ చేశారు ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు కొక్కు గంగాధర్ ని ఆలయ కమిటీ శాలువతో సత్కరించి అన్నప్రసాద కార్యక్రమాన్ని ప్రాంభించారు ఈ అన్న ప్రసాద కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని విజయవంతం చేశారు

# బాల్య వివాహాలపై చర్చిలో అవగాహన కార్యక్రమం



**కొడిమ్యాల,సెప్టెంబర్ 14,(ప్రజాజ్యోతి):**
బాల్య వివాహాలపై ఆదివారం మండల కేంద్రంలోని పలు చర్చిలలో సహాయ ఎన్జీవో కొడిమ్యాల మండల కోఆర్డినేటర్ లహరి అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 18 సంవత్సరాల వయసు నిండిన తర్వాతే బాలికలకు వివాహం చేయాలని తెలిపారు.భారతీయ చట్టాలను అనుసరించి వివాహ వయస్సు అమ్మాయికి 18,అబ్బాయికి 21 సంవత్సరాల తర్వాతనే పెళ్లి చేయాలని,బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలను వివరించారు.బాల్య వివాహాల గురించిన సమాచారం 1098 నెంబర్ కి కాల్ చేసి తెలపాలన్నారు.ఈ కార్యక్రమంలో చర్చి పాస్టర్లు ప్రశాంత్,పర్లపల్లి ఏలీయా,సభ్యులు పాల్గొన్నారు.